# రుజువులు లేని ఉద్యమం

## తెలంగాణా వేర్పాటు వాదుల
## 101 అబద్ధాలు, వక్రీకరణలు

విశాలాంధ్ర మహాసభ

# రుజువులు లేని ఉద్యమం

## తెలంగాణా వేర్పాటు వాదుల

## 101 అబద్ధాలు, వక్రీకరణలు

విశాలాంధ్ర మహాసభ

# రుజువులు లేని ఉద్యమం

## తెలంగాణ వేర్పాటు వాదుల 101 అబద్ధాలు, వక్రీకరణలు

మొదటి ప్రచురణ : మార్చి 2013

మూలం :

**Refuting An Agitation**
*101 Lies & Dubious Arguments of Telangana Separatists*

Published by us and released in New Delhi on January 22, 2013

© విశాలాంధ్ర

All rights reserved, No part of this publication may be reproduced, stored in or introduced into a retrieval system, or transmitted, in any from, or by ay means (electronic, mechanical photocopying, recording or otherwise) without the prior written permission of the publisher. Any person who does any unauthorized act in relation to this publication may be liable to criminal prosecution and civil claims for damages.

వెల :₹ 100/-

ప్రతులు : 5000

ప్రచురణ
**విశాలాంధ్ర మహాసభ,**
పోస్ట్ బాక్స్ 1359, హుమయూన్ నగర్ పోస్టాఫీస్,
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్

కవర్ డిజైనింగ్ & డిటిపి
*Creative*
Opp. State Bank of India,
Narsapur -534275, W.G.Dt.,

ముద్రణ

ISBN: 9780984238613
ISBN: 0984238611

# విషయసూచిక


| | |
|---|---|
| పరిచయం | 5 |
| చరిత్ర | 11 |
| భాష, సంస్కృతి | 31 |
| ఆర్థికాంశాలు | 47 |
| రాజకీయాలు | 87 |

# చరిత్ర

## 2500 ఏళ్ళ తెలుగు చరిత్రలో 2200 ఏళ్ళపాటు తెలంగాణది ప్రత్యేక అస్తిత్వం

# 1

చారిత్రకంగా ఇది నిజం కాదు. శాతవాహనులు, కాకతీయులు (క్రీ.శ.1162–1323) మొదలుకొని విజయనగర రాజులు (క్రీ.శ.1336–1565) వరకు కుతుబ్ షాహీలు (క్రీ.శ. 1518–1687) నిజాంల (క్రీ .శ.1720–1948) హయాంలోనూ చరిత్రలో చాలాకాలంపాటు తెలుగువాళ్ళు ఒకే రాజకీయ అస్తిత్వంలో ఉన్నారు. చివరికి ఇటీవలికాలపు ముస్లిం పాలన గమనించినా ఈ రోజున్న ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువభాగం ఒకే రాజకీయ అధికారానికి సామంతరాజ్యంగానే ఉన్నది. క్రీ.శ.1766 లో బ్రిటిష్ వారితో నిజాం కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా ఉత్తర సర్కారు ( మొదట్లో ఫ్రెంచ్ వారికిచ్చిన కోస్తాంధ్రప్రాంతం) ఇచ్చాడు. అందుకు బదులుగా నిజాం ఆలీఖాన్‌కు, కోరినప్పుడు అనుబంధ దళాలను పంపటానికి బ్రిటిష్ వారు ఒప్పుకున్నారు మరో ఒప్పందం ప్రకారం నిజాం క్రీ.శ. 1788 లో గుంటూరు సర్కారును వారికే అప్పగించాడు. ఆ తరువాత క్రీ. శ. 1800లో బ్రిటిష్ వారితో నిజాం ఇంకొక ఒప్పందం చేసుకుని రాయలసీమతో బాటు ఇప్పుడు కర్నాటకలో ఉన్న బళ్ళారి జిల్లాను ధారాదత్తం చేశాడు. వాటినే దత్తమండలాలు (సీడెడ్ జిల్లాలు) గా పిలుస్తున్నాం.

తెలుగు మాట్లాడే ప్రాంతంలోని వివిధ భాగాలను వేరు వేరు రాజులు కొద్ది కొద్ది కాలాల పాటు పాలించినప్పటికీ ఆనాటి చారిత్రక విభజనను ఆసరాగా చేసుకొని ఇప్పుడు రాష్ట్రాన్ని విభజించాలన్న వాదనను సమర్ధించలేం. ఈ వాదన ఎలా ఉందంటే, స్వాతంత్ర్యానికి ముందు భారతదేశాన్ని దాదాపు 500 మంది పైగా రాజులు, నవాబులు పాలించారు, మరెన్నో ప్రత్యేక సంస్థానాలు ఉండేవి కనుక ఇప్పుడూ అన్ని రాష్ట్రాలు ఉండాలని కోరినట్టుంది. ఇది సాధ్యం గాని వాంఛనీయంగాని కాదు. తెలుగుజాతి కొద్ది కాలాలపాటు వివిధ పాలకుల చేతుల్లో ఉన్నమాట నిజమే అయినప్పటికీ, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ గా ఉన్న భూభాగం చరిత్రలో మొదటినుండీ భాషాపరంగా, సాంస్కృతికంగా ఒకటే అన్నది తిరుగులేని నిజం ప్రాంతాల వారీగా ప్రత్యేక అస్తిత్వవాదం భారతదేశానికి చాలా ప్రమాదకరమన్నది నూరు శాతం నిజం.......

## వివిధ పాలనల విస్తరణ చూపిస్తున్న పటాలు




Map-1: Territorial Extent of Qutb Shahi Kingdom, circa 1670 (Sherwani, 1974).




Map-2 : Mughal Provinces of the Deccan under Nizam ul Mulk Asaf Jah I (1720-1738) (Nayeem, 1985)




Map-3: Hyderabad State Geo-Political changes 1759-1853. (Nayeem, 1970)

## నిజాంపాలనలో ఉన్న మతసామరస్యం ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం దెబ్బతిన్నది.

2

ఇదొక పచ్చి అబద్ధం. నిజాం పాలనాకాలంలో పరిపాలనా యంత్రాంగంలో ముస్లింల ఆధిపత్యం ఉండేది. నాటి హైదరాబాద్ రాష్ట్రంలోని కోటీ 70 లక్షలమంది ప్రజల్లో దాదాపుగా ఇరవై లక్షలు... అంటే 12 శాతం మంది ముస్లింలు, వారి సంఖ్య అంత తక్కువగా ఉన్నప్పటికీ, సైన్యంలోనూ, పోలీసు శాఖలోనూ 90 శాతం ఉద్యోగాలు సొంతం చేసుకోగా, ప్రభుత్వ పాలనావిభాగాల్లో వారి వాటా 80 శాతానికి పై మాటే. మత వివక్ష ఎంత దారుణంగా ఉండేదంటే, హైదరాబాద్ లాంటి రైల్వే స్టేషన్లలో ముస్లింలకూ, హిందువులకూ వేరువేరుగా "ముస్లిం టీ రూం," హిందూ టీ రూం" అని వేర్వేరుగా ఫలహారశాలలు ఉండేవి. టైమ్ మాగజైన్ 1948 ఆగస్టు సంచికలో 'ది హూల్డవుట్' శీర్షికన ఈ విషయాలు ప్రస్తావిస్తూ ఒక వ్యాసం ప్రచురించింది.

నిజాం మద్దతుతో పనిచేస్తున్న "అంజుమన్ తబ్లి గులిస్లామ్" అనే మత సంస్థ పేద, అట్టడుగువర్గాల ప్రజలను విస్తృతంగా హిందూమతం నుంచి ఇస్లాంలోకి మార్చేసింది. ఈ మతమార్పిడి కార్యకలాపాలను ప్రతిఘటించేందుకు ఆర్యసమాజ్ కూడా "శుద్ధి సభ" పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేసింది. వీటి ఫలితంగా ఈ రెండు మతసంస్థల మధ్య శతృత్వం పెరుగుతూ వచ్చింది.

పాలకులు ముస్లింలు. అందువలన పాలనా విభాగాలను, సాంస్కృతిక, మేధోరంగాలను వాళ్ళే శాసించేవారు. దీంతో హైదరాబాద్ రాష్ట్రంలోని అత్యధిక సంఖ్యాకులైన హిందువులు తమ అశక్తత కారణంగా ఆ ఆధిపత్యాన్ని మౌనంగా భరించవలసి వచ్చేది. అలాంటి తప్పనిసరి పరిస్థితుల్లో నిరంకుశపాలకుల పదఘట్టనలకింద నలుగుతూ కిక్కురుమనకుండా బతుకులు వెళ్ళదీయటాన్ని మతసామరస్యమని అనగలమా? ముస్లిం ఆధిపత్యం మీద హింసాత్మక నిరసనలు కానరానంత మాత్రాన అది మతపరమైన ప్రశాంతత కాబోదు.

## నిజాం పాలనలో ఉన్న తెలంగాణకూ. బ్రిటిష్ హయాంలోని ఆంధ్రప్రాంతానికీ సంబంధాలు లేవు

# 3

ఇదొక దురుద్దేశపూర్వక బుకాయింపు. తెలుగు ప్రజలు బ్రిటిష్, నైజాం పాలనల కింద విడివిడిగా ఉన్నా, తమ బలమైన సామాజిక, సాంస్కృతిక అనుబంధం వల్ల ఒకే రాజకీయ అధికారం కింద ఉండాలని చిరకాలంగా కోరుకుంటూ వచ్చారు.

ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావు తన జీవిత చరిత్రలో నిజాం ప్రభుత్వంలో పనిచేసిన ఉన్నతాధికారి నవాబ్ అలివర్ జంగ్ గురించి ప్రస్తావించారు. అలివర్ జంగ్ తనతో మాట్లాడుతూ "మద్రాస్ లోని ఆంధ్ర జిల్లాలను నిజాం ఏలుబడిలోని ఆంధ్ర జిల్లాలను కలపటమే మీ ఆంధ్ర ఉద్యమం ధ్యేయమన్నట్టు మా ప్రభుత్వం దృష్టికొచ్చింది" అన్నట్టుగా రాశారాయన.

నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో అప్పట్లో కొత్తగా నిర్మించిన నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో స్థిరపడదలచుకున్న కోస్తా ప్రాంత ప్రజలకు రాయితీలిస్తామంటూ నిజాం ఒక ఫర్మానా జారీచేసి మరీ ఆహ్వానించారు.

ఇరు ప్రాంతాల ప్రజలసంస్కృతి ఒకటే అయినప్పటికీ, కృత్రిమమైన పాలనా సరిహద్దులతో విభజనకు గురవటం వల్లనే ఇరువైపులా నివసిస్తున్న ప్రజలు నిజాం ప్రభుత్వాన్ని కూలదోయటానికి తెలంగాణ సాయుధ పోరాటంతో ఏకమయ్యారు. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు చెందిన అవిభాజ్య భారత కమ్యూనిస్ట్ పార్టీ ముఖ్యనేతలైన చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తమ్మారెడ్డి సత్యనారాయణ వంటివారు చరిత్రాత్మకమైన "తెలంగాణ సాయుధ పోరాటం"లో కీలకపాత్ర పోషించారు. వారు నిజాం ప్రాంతంలోని రావి నారాయణ రెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, భీంరెడ్డి నరసింహారెడ్డి, మఖ్దూం, బద్దం ఎల్లారెడ్డి తదితరులతో కలిసి పోరాటం సాగించారు. కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రా యూనిట్ నాయకులు పలువురు తెలంగాణ పోరాటంలో గెరిల్లా దళాలకు నాయకత్వం వహించారు.




ఉదాహరణకు– కోస్తా ఆంధ్రలోని కృష్ణాజిల్లాకు చెందిన కమ్యూనిస్టు రచయిత, పోరాట యోధుడు సుంకర సత్యనారాయణ "తెలుగు తల్లి బిడ్డలం, తెలంగాణ వీరులం, మాతృదేశ ముక్తి కొరకు పోరుసల్ప కదిలినాం" వంటి ఉద్యమగీతాలకు బాణీలు కట్టినట్టు కాసాని నారాయణ రాశారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1695**

* * *